




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబరు 5, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## బీఆర్ఎస్, బీజేపీ మధ్య
# చీకటి ఒప్పందం



- కాళేశ్వరం దర్యాప్తుపై కేంద్రాన్ని నిలదీసిన రేవంత్
- ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ అరెస్టు కోరిన సీఎం
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య గొప్ప ఒప్పందం ఉందని ఆరోపణ
- బీఆర్ఎస్ ఓటు కమలానికి మద్దతే..
- మహిళా సెంటిమెంట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శ
- జూబ్లీహిల్స్ పేదలకు రేవంత్ ఇళ్ల హామీ

హైదరాబాద్, నవంబర్ 5, 2025 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో ఈ నెల 11లోపు సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. ఫార్ములా-ఈ రేస్ దర్యాప్తులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వాలి" అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కాళేశ్వరం, ఫార్ములా-ఈ వ్యవహారాల్లో బీజేపీ కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో షేక్‌పేట్, రహమత్‌నగర్ ప్రాంతాల్లో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతూ, "బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం స్పష్టంగా కనిపిస్తోంది. సీబీఐకి కేసు అప్పగించినా మూడు నెలలైనా ఎఫ్ఐఆర్ రాలేదు. అనుమతి కోరినా ఫలితం లేదు" అన్నారు. "బీఆర్ఎస్‌కు ఓటు వేయడం అంటే

(మిగతా 2వ పేజీలో)



హైదరాబాద్ భవిష్యత్ కోసం
# బీజేపీకి ఓటెయ్యండి

వెంగళరావునగర్ రోడ్‌షోలో కిషన్‌రెడ్డి

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మజ్లిస్‌తో చేతులు కలిపాయని విమర్శ
- మతరాజకీయాలు నగరానికి హానికరమని వ్యాఖ్యానన
- హిందువులు ఐక్యతగా నిలవాలని పిలుపు
- అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థన

హైదరాబాద్, నవంబర్ 5, 2025 జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు కేవలం ఒక నియోజకవర్గానికే కాకుండా, హైదరాబాద్ రక్షణకు సంబంధించిన పోరాటమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి వెంగళరావునగర్ ప్రాంతంలో జరిగిన రోడ్‌షోలో ఆయన పాల్గొని ఓపెన్‌టాప్ వాహనంపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారాన్ని మజ్లిస్ మద్దతుతో కొనసాగించిందని, ఇప్పుడు కాంగ్రెస్ అదే దారిలో నడుస్తోందని ఆయన ఆరోపించారు. "హైదరాబాద్‌లో మంత్రి పదవి ఎవరికివ్వాలో, టికెట్ ఎవరికివ్వాలో దారుసలాంలోనే నిర్ణయం అవుతోంది. ఈ పరిస్థితి మన రాష్ట్రానికి అవసరమా?" అని ప్రశ్నించారు. నాటి నుంచి మజ్లిస్ పార్టీ నగరంపై ఆధిపత్యం సాధించిందని, పాతబస్తీలో హిందువుల కాలనీలు తొలగించేందుకు బెదిరింపులు, దాడులు జరిగాయని ఆయన పేర్కొన్నారు. "మతకల్లోలాలు రేపి (మిగతా 2వ పేజీలో)

## రియల్ ఎస్టేట్ దాహమే చేవెళ్ల దుర్ఘటనకు కారణం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి



- చేవెళ్ల బస్సు ప్రమాదంపై బీజేపీ ఎంపీ విమర్శ
- 2016లో బీజాపూర్ రహదారి ప్రాజెక్టు నిలిచిపోయిందని గుర్తుచేత
- నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందని వ్యాఖ్య
- గడ్డం రంజిత్ రెడ్డి కంపెనీల కోసం మార్పులు చేశారని ఆరోపణ
- ప్రజల ప్రాణాలను రాజకీయ లాభాలకోసం తాకట్టు పెట్టారని విమర్శ

## అజారుద్దీన్‌కి రెండు కీలక శాఖలు




- మైనార్టీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ బాధ్యతలు అప్పగింపు
- అక్టోబర్ 31న రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్
- మంత్రివర్గంలో సమతుల్యత సాధించే క్రమంలో ప్రభుత్వం నిర్ణయం



## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు.. ఆరుగురి మృతి!

## మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల సన్నాహాలు ప్రారంభం



ముంబై, నవంబర్ 4 : మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు తెరలేచింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం 246 మున్సిపల్ కౌన్సిల్‌లు మరియు మున్సిపల్ పంచాయతీలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జనవరి నెలలోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీనిలో భాగంగా డిసెంబర్ 2న ఓటింగ్ జరగనుండగా, తదుపరి రోజు అంటే డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టబడనుంది.



## రేపటి నుండి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను
# విచారించనున్న స్పీకర్

- నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ
- ఇరువైపుల వాదనలు విననున్న స్పీకర్
- ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ

బీఆర్ఎస్ దాఖలు చేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి రెండో దశ విచారణను నిర్వహించనున్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో (మిగతా 2వ పేజీలో)

## ఇది పాలనా? లేక దౌర్జన్య శాసనా?: కేటీఆర్

జూబ్లీహిల్స్ ప్రచారంలో కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శ

- విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టిందని ఆరోపణ
- ఉద్యోగులు, పెన్షనర్లపై ఆంక్షలు ప్రజా వ్యతిరేకమని వ్యాఖ్య
- కేసీఆర్ పాలనలో నగరం అభివృద్ధిని గుర్తుచేసిన కేటీఆర్
- కాంగ్రెస్ వాగ్దానాలన్నీ మోసం చేశాయన్న ఆరోపణ



హైదరాబాద్, నవంబర్ 5, 2025 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను ఉద్దేశించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. సోమాజిగూడలో పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, "వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిలిపివేసింది" అని ఆరోపించారు. ఫీజు బకాయిలను చెల్లించకుండా, విజిలెన్స్ దాడులతో కళాశాలలను బెదిరించడం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని అన్నారు. "విద్యపై దాడి చేయడం అభివృద్ధి వైపు తీసుకెళ్లదు" అని

(మిగతా 2వ పేజీలో)




# ఎన్డీయే గెలుపు ఖాయం

- బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం తప్పదని ప్రధాని మోదీ వ్యాఖ్య
- రికార్డు స్థాయి మెజారిటీతో ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని విశ్వాసం
- రాహుల్, తేజస్వీపై ప్రధానమంత్రి వ్యంగ్య వ్యాఖ్యలు
- మహిళా కార్యకర్తలతో వర్చువల్ సమావేశం నిర్వహించిన మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పటికే రికార్డు స్థాయి మెజారిటీతో తీర్పు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. మంగళవారం ఆయన బిహార్ బీజేపీ మహిళా కార్యకర్తలతో నమో యాప్ ద్వారా వర్చువల్‌గా మాట్లాడారు. మహిళా కార్యకర్తల కృషిని ప్రశంసిస్తూ, ఎన్నికలలో వారి పాత్ర కీలకమని చెప్పారు. గత రెండు దశాబ్దాల్లో ఎప్పుడూ లేని స్థాయిలో ప్రజల మద్దతు లభిస్తోందని మోదీ అన్నారు. మహిళల పాల్గొనడం ఎక్కువగా కనిపిస్తోందని, ఇది పార్టీ విజయానికి సూచనగా భావిస్తున్నానని (మిగతా 2వ పేజీలో)

# ఒకవైపు ఉద్యోగం మరోవైపు కవితా లేఖనం

## ఆదర్శంగా నిలుస్తున్న మాజీ ఆర్మీ ఉద్యోగి రాజేష్ పివ్హాల్


















వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4 : పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదనినిరూపిస్తున్నారు మందమర్రి పట్టణం లోని 1వ జోన్ కు చెందిన మాజీ ఆర్మీ జవాన్ సింగరేణి రక్షణ ఉద్యోగి రాజేష్ కుమార్ పివ్హాల్. ఒక వైపు దేశ రక్షణ రంగమైన ఆర్మీలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి తన సర్వీసును పూర్తి చేసుకొని దేశ సేవలో తరించిన ఆయన తన ఆర్మీ పదవి విరమణ అనంతరం, సింగరేణిలో ఉద్యోగిగా విధుల్లో చేరి తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూనే తనలో దాగి ఉన్న కవిని ఆవిష్కృతం చేశారు రాజేష్ కుమార్ పివ్హాల్. రాయాలనే తపన ఉంటే కాదేది కవితకనర్హం అన్నట్లుగా తన చేతిలో నుండి జాలువారిన అక్షరాలను కవితలుగా ఆవిష్కృతం కాగా అందులో జాలువారిన కవితలన్నీ దేశభక్తికి సంబంధించినవి కావడంతో దేశం పట్ల ఆయనకున్న భక్తి భావాలు, నిబద్ధత తన కవితల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటి వరకు ఆయన రాసిన కవితలు అన్ని దేశభక్తికి సంబంధించినవి కావడంతో ఆయనలో నిండి ఉన్న దేశభక్తిని స్పష్టం చేస్తుంది.

### చిన్నతనం నుండే మెండుగా దేశభక్తి...

సికింద్రాబాద్ లోని వెస్ట్ మారేడుపల్లి లో నివాసం ఉండే ఓం ప్రకాష్ పివ్హాల్ - బర్బాయి పివ్హాల్ దంపతులకు 28 ఆగస్టు 1968లో రాజేష్ పివ్హాల్ జన్మించారు. తండ్రి ఓం ప్రకాష్ ఆర్మీలో ఉద్యోగి కాగా తన సోదరుడు సైతం ఆర్మీలో ఉద్యోగిగా ఉండడంతో చిన్నతనం నుండే దేశభక్తి భావం ఆయనలో పెంపొందింది. రాణిగంజ్ లోని హిందీ విద్యాలయంలో ఏడవ తరగతి వరకు చదువుకోగా, 1983లో ఎస్ఎస్సి ప్రైవేట్ గా రాసి ఉత్తీర్ణులయ్యారు. 1985లో తన 19 వ యేటా ఆర్మీలో ఉద్యోగిగా ఎంపికై దేశ సేవలో తరించడమే కాకుండా కార్గిల్ యుద్ధ సమయంలో శత్రువులతో వీరోచితంగా పోరాడాడు. ఒకవైపు కష్టతరమైన దేశ రక్షణ రంగంలో కీలకంగా ఉండే ఆర్మీలో జవాన్ గా విధులు నిర్వహిస్తూనే తనకున్న కొద్దిపాటి తీరిక సమయంలో సమయాన్ని వృధా చేయకుండా కవితలు రాయడం అందులో దేశభక్తికి సంబంధించిన కవితలు రాసి కవితల ద్వారా తన లోని దేశభక్తిని చాటుకున్నారు.

### మహనీయులను స్మరిస్తూ అనేక కార్యక్రమాలు.....

చిన్నతనం నుండి మదినిండా దేశభక్తిని పెంపొందించుకున్న రాజేష్ కుమార్ పివ్హాల్, దేశ స్వతంత్ర ఉద్యమంలో పోరాడిన మహనీయులను స్మరిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో దేశభక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఆర్మీ జవానుగా 2004లో పదవి విరమణ పొందగా 2008 సంవత్సరంలో సింగరేణిలో ఎస్ అండ్ పిసి ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టి సింగరేణిలో సంస్థ ఆస్తుల రక్షణ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. దేశానికి రక్షణగా దేశ సరిహద్దులో విధులు నిర్వహించిన ఆయన సింగరేణి సంస్థ ఆస్తుల రక్షణలో సైతం తన వంతు పాత్ర పోషిస్తూ అధికారుల మన్ననలు పొందుతున్నారు. ఇదిలా ఉండగా చిన్నతనం నుండే తనలో దేశభక్తిని పెంపొందించుకున్న ఆయన స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన మహనీయులను స్మరిస్తూ వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను విద్యాలయాల్లో నిర్వహిస్తూ విద్యార్థుల్లో చిన్నతనం నుండే దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో వీరోచితంగా పోరాడిన భగత్ సింగ్, అశ్ఫాకుల్లాఖాన్, మదన్ లాల్ డింగ్రా, కన్నైలాల్ దత్త, సుఖదేవ్, తదితర మహనీయులను స్మరిస్తూ వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలను విద్యార్థుల సమక్షంలో నిర్వహిస్తూ విద్యార్థుల్లో దేశభక్తిని భావాన్ని పెంపొందించేందుకు తనవంతుగా కృషి చేస్తున్నారు.

### దేశభక్తి పైనే కవితలు....

ఆర్మీలో విధులు నిర్వహిస్తూనే తనకు తీరిక దొరికినప్పుడు కవితలు రాయడం అలవాటు చేసుకున్నాడు 2000 సంవత్సరంలో కవితలు రాయడం ప్రారంభించినాయన ఇప్పటివరకు 310 గా కవితలు రాశాడు 2005లో చాతి పర్ జాయే చట్టాన్ కీ (దేశ రక్షణ కోసం ఎదురు తిరిగి పోరాడటం) , కవితా సంపుటి తీసుకొచ్చారు. ఇందులో హిందీలోనూ 12 కవితలు ఉన్నాయి. 2006లో జానున్ ఉన్ కా కవిత సంపుటిలో 102 కవితలున్నాయి. 2007లో బూ%శీ%ద్ బూ%శీ%ద్ కూన్ దేగయే సంపుటి 107 కవితలతో తీసుకొచ్చాడు. ఇలా హిందీ ఉర్దూ భాషలో దేశభక్తిపై కలం కదిలించి ఆర్మీ జవాన్ గానే కాకుండా కవిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన రాసిన కవితలు ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ పుస్తక రూపంలో ప్రచురించగా ప్రముఖ ఉర్దూ పత్రికలైన సియాసత్ , మున్సిఫ్, ఎతేమాడ్, తాజ్ దక్కన్ లతోపాటు కర్ణాటక నుండి వెలువడే భారత్ వాణి , హైదరాబాదు నుండి ప్రచురితమయ్యే విశాలాంధ్ర , హిందీ పత్రిక స్వతంత్ర వార్త తో పాటు పలు మాస పత్రికల్లో ప్రచురితమయ్యాయి.

### అవార్డులు ప్రశంసలు....

రాజేష్ కుమార్ పివ్హాల్ ఆర్మీ జవాన్ గా విధులు నిర్వహిస్తూనే ప్రముఖ కవిగా గుర్తింపు తెచ్చుకున్నారు.కవిగా ప్రాచుర్యం పొందడంతో అనేక అవార్డులు ప్రశంసలు అందుకున్నారు. ఆర్మీలో సైనికుడిగా విధులు నిర్వహించి కార్గిల్ యుద్ధం, పార్లమెంటుపై ముష్కరుల దాడుల్లో శత్రువులతో వీరోచితంగా పోరాడి దేశభక్తిని చాటు కోవడమే కాకుండా, స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారిని స్మరిస్తూ రాసిన కవితలకు గాను ఉర్దూ అకాడమీ వారు 2005లో నగదు ప్రశంసా పత్రాన్ని అందించి ఘనంగా సన్మానించారు. 2006లో దేశభక్తి పై రాసిన పుస్తకాలను చూసిన అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం ప్రశంసిస్తూ ప్రశంసాపత్రం అందజేశారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నాటి రాష్ట్ర గవర్నర్ రామేశ్వర్ ఠాగూర్ లు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

### దేశభక్తిని పెంపొందించడమే ధ్యేయం : రాజేష్ పివ్హాల్-

దేశభక్తి భావాన్ని తన నరనరాల్లో జీర్ణించుకొవడమే కాకుండా ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా కవితలు రాయడం మొదలు పెట్టాను. ఇప్పటి వరకు దేశభక్తి భావం కోసం దేశం కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగాలను స్మరిస్తూ 310 కి పైగా కవితలు రాశాను. అవి హిందీ ఉర్దూ భాషల్లో ప్రచురితమై ప్రముఖులచే ప్రశంసలు అందుకోవడం జీవితంలో మర్చిపోలేని మధురానుభూతి. కవితలు రాసేందుకు తన సహ ధర్మచారిని రాణి సహకారం మరువలేనిది. దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి భరతమాతను గౌరవించాలి. హిందీ ఉర్దూ భాషలో ప్రతివిధమైన కవితలను తెలుగు భాషలకు అనువదించి ముద్రించేందుకు కృషి చేస్తాను.



# సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష ల మేరకు ఓయూ సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నది

## విసి కుమార్ మొలగారం

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 4.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపకల్పనలో భాగంగా ఉప కులపతి ఆచార్య కుమార్ మొలుగరం అధ్యక్షతన అధికార యంత్రాగం విస్తృత సమావేశాలు నిర్వహిస్తోంది. వెయ్యి కోట్ల రూపాయల నిధులతో ఓయూను ప్రపంచ స్థాయి విద్యాకేంద్రంగా తీర్చిదిద్దే ప్రక్రియకు అవసరమైన సమాచారాన్ని సేకరిస్తోంది. ఈ మేరకు భాగస్వామ్య పక్షాలతో ఓయూ పాలకవర్గం సమావేశమవుతోంది. వారం రోజులుగా సెనెట్ హాల్ లో ఓయూలోని ఆయా విభాగాల డీన్లు, ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యయన మండలి అధ్యక్షులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థి ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి.. సలహాలు, సూచనలు తీసుకున్నారు. విద్యా సంస్కరణలు, పాఠ్యక్రమంలో నూతనత, మౌలిక వసతుల బలోపేతం, పరిశోధన, గ్లోబల్ సహకారాన్ని మెరుగుపరచడానికి అవసరమైన వ్యూహాత్మక అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. విశ్వవిద్యాలయ బోధనేతర, పరిపాలనా సిబ్బందితో ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లు, ల్యాబ్ అసిస్టెంట్లు,సూపర్వైజర్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, డెప్యూటీ రిజిస్ట్రార్లు, జాయింట్ రిజిస్ట్రార్ పాల్గొన్నారు. పరస్పర సంభాషణ ద్వారా విశ్వవిద్యాలయ పరిపాలనా వ్యవస్థలోని ప్రాథమిక స్థాయి సిబ్బంది నుండి ప్రాయోగిక అనుభవాలు, సూచనలు సేకరించేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. విద్యా సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్ వనరులు, వసతి సౌకర్యాలు, క్యాంపస్ వాతావరణంపై విద్యార్థులతో జరిగిన సమావేశం విస్తృతంగా చర్చించింది. ఇందులో దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యా, పరిపాలన, విద్యార్థి వర్గాల చర్చల ద్వారా పొందిన సూచనలు, త్వరలో ప్రభుత్వానికి సమర్పించబోయే సమగ్ర వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (. డీపీఆర్) తయారీకి ఉపయోగపడుతాయని ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ తెలిపారు. ఈ నివేదిక ద్వారా నిధుల సమీకరణకు మర్గం సుగమమవుతుందని... ఉస్మానియా విశ్వవిద్యాలయ సమగ్ర ప్రగతి ప్రాజెక్టు అమలుకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఆధునిక అభ్యాస స్థలాలు, సృజనాత్మక పరిశోధన వాతావరణాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేద్దామని పిలుపునిచ్చారు. సమావేశాల్లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 4...ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై. పార్థసారథి గారి పర్యవేక్షణలో “కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టువర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్బీ ఎ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్”లి అనే అంశంపై చేసిన విశ్లేషణాత్మక పరిశోధనకు గాను కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును మంజూరు చేసింది. సామాజిక న్యాయ సాధనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశకత్వంలో నడుస్తున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్)లో కీలక నాయకుడిగా ఎదిగిన శేఖర్ ఓయూ అధ్యక్షుడిగా,పలు జిల్లాలకు ఇన్చార్జ్గా తన సేవలను అందిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం యర్కారం గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించిన తల్లిదండ్రులు సరోజ-అంజయ్య దంపతులకు జన్మించిన శేఖర్ చిన్న వయసులోనే విద్యపట్ల ఆసక్తి పెంచుకొని, ఐదవ తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆపై ఎల్.బి.నగర్లో పదో తరగతి వరకు,ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి తక్కువ వనరులతోనే ఉన్నత విద్య వైపు అడుగులు వేశారు.నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న కాలంలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడగా,విద్యార్థి నాయకుడిగా పోరాటాలలో ముందువరుసలో నిలబడి తన కృషితో అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో పీజీ పూర్తి చేసిన శేఖర్ ఒకవైపు సామాజిక న్యాయ ఉద్యమంలో కొనసాగుతూనే, మరోవైపు ఉన్నతవిద్యలో ప్రగతిని ఆపకుండా పీహెచ్డీ ప్రవేశం పొంది పరిశోధనలో ప్రతిభ చాటారు.డాక్టరేట్ బిరుదు అందుకున్న అనంతరం తనకు స్ఫూర్తిగా నిలిచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగను వారి నివాసంలో ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పరిశోధన అవాంతరం లేకుండా పూర్తిచేయడానికి ఎంతో చొరవ తీసుకొని సహకరించిన తన గురువర్యులు ప్రొఫెసర్ వై. పార్థసారథి తో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని అధ్యాపకులు, సిబ్బంది అందరికీ



ధన్యవాదాలు తెలిపారు.చిన్నతనంలో కూలీ పనులు చేస్తూ మరోవైపు సామాజిక న్యాయం,సమానత్వ సాధన కోసం జరిగిన దండోరా ఉద్యమంలో నిబద్ధతతో పనిచేస్తూనే, విద్యను ఆయుధంగా మార్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకున్న కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకవర్గం, విద్యార్థి సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలిపారు



## జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మాగంటి సునీత మద్దతుగా విస్తృత ప్రచారం

## బిఆర్ఎస్ అభ్యర్థి ని భారీ మెజార్టీతో గెలిపించాలి పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మాగంటి సునీత మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు, బోరబండ డివిజన్ స్వరాజ్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత దశాబ్దంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్తు, కాళేశ్వరం ప్రాజెక్టు, కెసిఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, పథకాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాలను మార్చేశాయని తెలిపారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎటువంటి హామీని నెరవేర్చలేకపోయిందని 4 వేల పెన్షన్ ఇవ్వలేకపోయిందని, ఆరు గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్న మాటను మరిచిపోయిందని, గృహలక్ష్మి పథకం ప్రజలకు దూరమైందని ఇంటింటి వైద్యం సేవలు నిలిపివేసిందని బతుకమ్మ చీరలు, గర్భిణీలకు ఇచ్చే కిట్టు నిలిపివేత, రైతులకు మద్దతు ధర పంట కొనుగోలు జరగడంలేదని విమర్శించారు, ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో పొందిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గుర్తుచేసుకొని మరొకసారి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మాగంటి సునీతని ఘనవిజయంతో గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## కులాంతర వివాహితుల జాతీయ సమ్మేళనం జయప్రదం చేయండి

## కె.వి టిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ లింగం - అన్నంపట్ల కృష్ణ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కులాంతర మతాంతర వివాహితుల రక్షణ కోసం సమగ్ర చట్టం తీసుకు రావాలని డిమాండ్ తో నవంబర్ 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న జాతీయ సమ్మేళనమును జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ లింగం అన్నం పట్ల కృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులాంతర మతాంతర వివాహితులపై దాడులు బెదిరింపులు, హత్యలు పెరుగుతున్నాయన్నారు కులం పేరా మతం పేరా సనాతన ధర్మం పేరా ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి పరిస్థితులలో కులాంతర వివాహితులకు రక్షణ చట్టం అత్యవసరం అని వారన్నారు. మూడు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం భద్రత నివాసం సౌకర్యాలు ఉపాధి హామీలు ఇంకా అమలు కాలేదని మండిపడ్డారు. జిల్లాలో ఉన్నటువంటి కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్నటువంటి వారు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలన్నారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో

## బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ఇంటింటి ప్రచారం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబిలీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్,బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. సోమవారం రోజు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం ను చేసారు. బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద భాస్కర్ రావు తో కలిసి బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించడం జరిగింది. ప్రజల నుండి అనూహ్యంగా స్పందన రావడం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉత్సాహం ను ఇచ్చిందని తప్పక బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధిస్తారు అని శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలేష్, సతీష్, మైనారిటీ నాయకులు అహ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల

## కార్యక్రమాన్ని పరిశీలించిన జెడిఎహెచ్ డాక్టర్ రమేష్

మిర్యాలగూడ నవంబర్ 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండల పరిధిలోని దొండవారిగూడెం కొత్తగూడెం గ్రామాలలో ఆవులు, గేదెలకు సుమారు 881 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మంగళవారం టీకాల కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ జివి.రమేష్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు మండల పరిధిలోని మిర్యాలగూడ పట్టణం, చింతపల్లి, ఆలగడప, అవంతిపురం, బాదలపురం, సుబ్బారెడ్డిగూడెం, తుంగపాడు, వెంకటాద్రిపాలెం,జప్తివిరప్పగూడెం, చిల్లాపురం, ఉట్లపల్లి, యాద్గారుపల్లి, గ్రామాలలో గల 9,538 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పూర్తయిందని. కార్యక్రమం ఈ నెల 15 వరకు చేయడం జరుగుతుందన్నారు. పశుపోషకులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గరమాదేవి తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ జూలకంటి వెంకటరెడ్డి, డాక్టర్ బి.శంకర్రావు, డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, జెవిఓ కృష్ణ, ఎల్ఎస్ఏలు నాగరాజుయాదవ్, నాగేందర్, రమ్య, శ్రీకాంత్, విఏ అజ్జూర్, ఓయస్ లు, గోపాలమిత్రలు, మైత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి

### డాక్టర్.నరేష్ బోనగిరి, సహాయ సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, జగిత్యాల జిల్లా




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ మెగా పశు వైద్య శిబిరాన్నీ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో డాక్టర్.నరేష్ బోనగిరి, సహాయ సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, జగిత్యాల జిల్లా ఆకస్మిక తనిఖీ చేశారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి 6 నెలలకు ఒకసారి జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం (నేషనల్ %ూఅఱఎఝశ్రీ% డిసైజ్ కంట్రోల్ ప్రోగ్రాము) కింద ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయబడుతున్నాయని డాక్టర్.నరేష్ బోనగిరి, సహాయ సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, జగిత్యాల జిల్లా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 నెలల వయస్సు దాటిన పశువులకు (గేదెలు,ఎద్దులు,ఆవులు) టీకా వేయించాలని, దీని కోసం జగిత్యాల జిల్లాలో 69 టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మన జిల్లా లో ఉన్న 32,534 గోజాతి( ఆవులు, ఎద్దులు లేగలు) పశువుల కు, 85,200 గేదే జాతి (బర్రెలకు) పశువులకు అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాల్లో టీకాలు వేయబడతాయని తెలిపారు. గాలి కుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి అని, పికోర్నా వీరిడి అనే వైరస్ వలన వస్తుందని తెలిపారు. ఈ వ్యాధికి గురి అయిన పశువులలో మరణాల శాతం తక్కువ ఉన్నప్పటికీ, ఉత్పాదక, పునరుత్పాదక శక్తి తగ్గి పాడి రైతులకు అపార ఆర్థిక నష్టం కలుగుతున్నదని తెలిపారు. అనంతరం డాక్టర్ నరేష్ రెడ్డి గడ్డం, పశు వైద్య శస్త్ర చికిత్సకులు మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి సోకిన పశువులలో 104-106ఎఫ్ జ్వరం వొస్తుందని తెలిపారు. వ్యాధి సోకిన పశువుల నోటిలో, గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయని తెలిపారు. వ్యాధి తీవ్రత ఎక్కువైనప్పుడు మేత మేయక చనిపోతాయని తెలిపారు. కాబట్టి 4 నెలలు దాటిన పశువులన్నిటికీ టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ లు అలిగేటి రవీందర్, మిర్యాల నాగేందర్ రెడ్డి, వాసం శివ కుమార్, కార్యాలయం సహాయకులు షేక్ అహ్మద్, అనిల్, పోచయ్య, రైతులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4

తెలంగాణ గెజిటెడ్ ఉపాధ్యాయ సంఘం, టీ షాట్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని విద్యార్థులకు మంగళవారం ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులను బయటకు తీయడానికి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్ అన్నారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరచాలని ఆయన అన్నారు. విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు పెట్టారు. ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి అనుశ్రీ (కస్తూరి భా గాంధీ పాఠశాల) రెండవ బహుమతి డి. అలేఖ్య (రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల) తృతీయ బహుమతి నిత్య శ్రీ (కేజీబీవీ రాయికల్ ) సాధించ్చారు. క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి రామాజీపేట్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఉపన్యాసల పోటీలో ప్రథమ బహుమతి డి. చంద్రిక (అల్లీపూర్ హైస్కూల్), ఎ. దీక్ష మాహి (కేజీబీవి రాయికల్ ), తృతీయ బహుమతి కె. శ్రీరామ్ (బాలికల ఉన్నత పాఠశాల )విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,కార్యక్రమ ఇంచార్జి, ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్,చిప్ప మల్లేశం, పొన్నం రమేష్, జీవన్ రెడ్డి, రాపర్తి నర్సయ్య,చిలివేరి విజయ్, శ్రీనివాస్ రెడ్డి, పద్మ లు పాల్గొన్నారు.

## మూసి వేసిన రోడ్డును తెరవాలి......ఆక్రమణలు తొలిగించాలి...అధికారులు పట్టించుకోవాలి గ్రామస్తులు.....



మియాపూర్ వార్త మిర్రర్ : ట్రాఫిక్ రద్దీని తగ్గించి, అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తున్న అధికారులు ఉన్న రోడ్డును ఆక్రమించి మూసి వేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ లోని దీప్తిశ్రీ నగర్ నుండి మక్త మహబూబ్ పేట్ కు వేసిన సీసీ రోడ్డు ను మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి అడ్డుకుని రోడ్డును మూసి వేసి అడ్డుగా రేకులు అడ్డం పెట్టాడు. గతంలో కూడా ఇలాగే చేస్తే గ్రామస్తులు ఇటు అధికారులకు, అటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ కు పిర్యాదు చేయగా రవికుమార్ యాదవ్ అధికారులపై ఒత్తిడి తేవడం తో మూసి వేసిన రోడ్డు ను తిరిగి తెరిచారు. కొన్నాళ్ళు వాహన దారులు రాకపోకలు సాగించారు. కానీ అది ఎంతో కాలం లేకుండానే సదరు వ్యక్తి ఈ స్థలం నాది అంటూ మళ్ళీ మూసి వేసి రోడ్డుకు అడ్డంగా రేకులు పాతాడు. దీంతో రాకపోకలు ఆగిపోయాయి. మక్తా గ్రామస్థులు, రెడ్డి కాలని, బీకే ఎన్ క్లేవ్ కాలనీల నుండి చందానగర్, లింగంపల్లి వైపు కు రావాలంటే మియాపూర్ నుండి చుట్టు తిరిగి రావాల్సి ఉందని, దీంతో సమయాభావం ఏర్పడుతుందని వాహన దారులు వాపోతున్నారు. మూసి వేసిన రోడ్డును తెరిచి గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల కాలనీ ప్రజల కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు.హైడ్రా కు పిర్యాదు చేస్తాం - గ్రామస్తులు ఆక్రమించిన వ్యక్తి పక్కకు తప్పుకోకపోతే తాము జి హెచ్ ఎం సి, అధికారులతో పాటు హైడ్రా అధికారుల దృష్టి కి తీసుకెళ్తామని గ్రామస్తులు హెచ్చరించారు. అడ్డుగా పెట్టిన రేకులను తక్షణమే తొలగించాలని కోరారు.

## కళాశాలల యాజమాన్యం, అధ్యాపక బృందం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన



మిర్యాలగూడ నవంబర్ 4:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి కళాశాలల బంద్ లో భాగంగా రెండో రోజు మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ఓ మహానుభావ మీ స్ఫూర్తితో పోరాటం చేస్తున్నాం పాలకులకు జ్ఞానోదయం కల్పించాలని కోరుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు సకాలంలో రాకపోవటంతో యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థుల జీవితాలు సంక్షోభంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని, అనేక కళాశాలలు మూతపడే పరిస్థితులు దాపరించాయని వారు వాపోయారు. ప్రభుత్వాలు ఆయా సందర్భాలలో ఇచ్చిన హామీలు విస్మరించారని, బకాయి రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేసి వారి జీవితాలలో వెలుగు నింపాలని ఇచ్చిన వినతిపత్రంలో కోరుకున్నారు. కార్యక్రమంలో విజేత కళాశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్ కె.మధు, అధ్యాపకులు ఇ.రమేష్, ఎం.జ్యోతి, వీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04 : పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ ను గూర్చి ప్రభుత్వం తో మాట్లాడి విడుదల చేయించగలరని మనవి చేస్తూ చౌటుప్పల్ ప్రయివేటు ఇంటర్, డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్, లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసనమండలి సభ్యులు(ఎమ్మెల్సీ ) తీన్మార్ మల్లన్నకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత 4 సం,,రాల నుండి జిల్లా వ్యాప్తంగా 8000 కోట్ల రూ,,లు పెండింగులో ఉన్నాయి. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందంతో రాష్ట్ర ప్రయివేటు మేనేజ్మెంట్ అసోసి యేషన్ సభ్యులు చర్చలు జరిపితే, టోకెన్ ఇచ్చిన 1200 కోట్లలో 600 కోట్లను దసరా పండుగకు, మిగతా 600 కోట్లను దీపావళి లోపు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అందులో నుండి కేవలం 300 కోట్లను మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారన్నారు. కావున మిగతా 900 కోట్ల గూర్చి అడిగితే ఎలాంటి స్పందన లేదని అన్నారు.నిన్నటి నుండి కాలేజ్ ల బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెండింగులో ఉన్నస్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ ని విడుదల చేయించగలరని మనవి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎం జి యు ప్రయివేటు మేనేజ్మెంట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బత్తుల శంకర్ నలంద డిగ్రీ కళాశాల,మాతృశ్రీ డిగ్రీ కళాశాల, ప్రతిభ ఒకేషనల్, జేబీఎం ఒకేషనల్, బీ.పిడి, శ్రీ చైతన్య పారమెడికల్ కళాశాల మేనేజ్మెంట్ మరియు ప్రైవేటు అధ్యాపక బృందం సభ్యులు, చిలువేరు శ్రీనివాస్, వాలుగొండ శ్రీనివాస్, జంగయ్య, చిలువేరు దుర్గయ్య, గుఱ్ఱం రవి కుమార్, కట్టెల లింగస్వామి, శేఖర్ రెడ్డి, పానుగుళ్ల మల్లేశం, సంకటి అంజయ్య, గంగాదేవి మహేష్, దేవరకొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదె గెలుపు: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలసి ఇంటింటి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, నయనా చారి, గిరి ముదిరాజ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లాలో తడిసిన ప్రతి గింజను ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు రైతులు పండించిన ప్రతి గింజను సైతం ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని ఇచ్చిన హామీని గాలికి వదిలేయడం జరిగిందని అన్నారు. ఆరుకాలం పండించిన పంట మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చి నెలలు గడుస్తున్న మ్యాచరి పేరుతోటి వడ్లను కొనుగోలు చేయలేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్నట్లు వర్షాల వల్ల వడ్లు సైతం వర్షానికి కొట్టుకుపోయి మొలకలుగా మారడం వల్ల రైతులు అప్పుల తో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మ్యాచ్ రిపేర్ తోటి అశ్రద్ధ చేయకుండా రైతులు పండించినటువంటి పంటలను త్వరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు



## కల్వకుర్తిలో దొంగల హల్‌చల్

కల్వకుర్తి నవంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి సుభాష్‌నగర్‌లో నిన్న రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. నూతన గృహప్రవేశం చేసిన కుటుంబం నిద్రలో ఉండగా ఈ దొంగతనం చోటుచేసుకుంది. మూడు గంటల సమయంలో తెలియని దొంగలు ఒక మహిళ మెడలో ఉన్న బంగారు నల్లపూసల దండ 3 తులాలు విలువైనది. ఎత్తుకుపోయారని బాధితురాలి కుమారుడు లక్ష్మణ్ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని కల్వకుర్తి సిఐ నాగార్జున, మరియు క్లూస్ టీం పరిశీలించారు. పోలీసులు దొంగల జాడ కోసం దర్యాప్తును కొనసాగిస్తున్నారు.



## ఆగమోత్కూర్ అంగన్వాడీలో బేటీ బచావో బేటీ పడావో

మిర్యాలగూడ నవంబర్ 4:-( వార్త మిర్రర్) దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ జడ్పీ హై స్కూల్ లో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఒ ఎన్.చంద్రకళ మాట్లాడుతూ కిశోర బాల, బాలికలకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్, అక్రమ దత్తత గురించి వివరించారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ జి. నాగమణి, హెచ్‌ఎం వినోద్ కుమార్, హై స్కూల్ టీచర్స్ ఎల్.నగేష్, ఎన్.జనార్ధన్ కె.నాగేందర్ రెడ్డి, ఎన్.అనంతరెడ్డి,బ్లాండిన, గురువయ్య, ఆనంద్ కుమార్, అంగన్వాడి టీచర్స్ హేమలత, షాకిరాబాను ,కిశోర్ బాలికలు పాల్గొన్నారు.



## కార్యకర్తల్లా నాయకులు పనిచేయాలి: కెఎల్ఆర్

### జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి

### మహేశ్వరం నియోజకవర్గం ముఖ్య నాయకులకు బూత్‌ల బాధ్యత

### ప్రచారంలో పాల్గొనే నేతలు 9గంటలకు చేరుకోవాలి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 : ఓ రాజు రాజ్యమేలాలంటే... ఓ మంచి సలహాలు ఇచ్చే మంత్రి ఉండాలి. అలాగే ఓ నాయకుడు ప్రజాప్రతినిధి కావాలంటే కార్యకర్తల్లా పని చేసి సైన్యం ఉండాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజీగూడ కాలనీల్లో రాత్రి విస్తృత ప్రచారం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ... నాయకులు సైతం కార్యకర్తల్లా పని చేసి నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేయాలని చెప్పారు. ప్రతీ డివిజన్, బూత్ స్థాయిలో మహేశ్వరం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఇంటింటి ప్రచారం, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అందించే రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత కరెంట్, ఆర్టీసీ బస్సు ప్రయాణం సహా పలు పథకాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 80శాతం ప్రజలు తీసుకుంటున్నారని కేఎల్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సహా మహేశ్వరం నియోకవర్గం కాంగ్రెస్ సేనా పాల్గొంది.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటుకు వినతిపత్రం అందించి నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటుకు వినతిపత్రం అందించి నిరసన తెలిపారు, సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకై ఉపయోగపడే ఫీజు రియంబర్స్మెంట్ 6 సంవత్సరాల నుంచి విడుదల చేయకపోవడం పై విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ లో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వేలకోట్లు ప్రపంచ అందగత్తెల కార్యక్రమాలు నిర్వహించి, భారతదేశంలో జరిగే ప్రతి రాష్ట్రాల్లోని ఎన్నికలకు తెలంగాణ ఆదాయాన్ని రాహుల్ గాంధీకి మూటలు కట్టి పంపుతూ రాష్ట్ర మంత్రులు గాలి మోటార్ లో తిరుగుతూ ఉపయోగపడని వృధా ఖర్చులు చేస్తూ బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మాత్రం చెల్లించడం లేదని ఆరోపించారు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతం చేస్తామని హెచ్చరించారు ఎస్ఎఫ్ఐ నాయకులు

## మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడల ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి..





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది నవంబర్ 04 : తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, %శ్రీ%69వ పాఠశాల క్రీడా సమాఖ్య ట్రినిటీ చౌటుప్పల్ కేంద్రంలోని లో మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడల ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన విద్యాశాఖ అధికారులు ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు రెండు రోజులపాటు జరిగే ఈ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనంతరం ఈ ఛాంపియన్షిప్ లో పాల్గొనే 7 ఉమ్మడి జిల్లాల క్రీడా కారుల వందన సమర్పణ స్వీకరణ చేయడం జరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే, వారికి ఎంత చేసినా తక్కువే మంచి చదువులు చదువుకొని ఉన్నంత ఎదగాలని అన్నారు. చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండండి క్రీడలకు దగ్గరగా ఉండండి. క్రీడల్లో పాల్గొనేటట్లుగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి అన్నారు. ప్రభుత్వ విద్య ప్రభుత్వ వైద్యం రెండు బాగున్నపుడే పేదలకు న్యాయం జరిగినట్లు అన్నారు. గ్రామాలలో మన చిన్ననాడు ప్రభుత్వ బడులు ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలాగే ఉన్నాయి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపైన ఉంది ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నా వంతుగా ప్రభుత్వంతో మాట్లాడి సదుపాయాలు కల్పిస్తున్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద కొంతమేర ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం ఇటీవల మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించాం. సమాజసేవలో ఉన్న గొప్ప వ్యక్తులు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాలి మల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యానికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎంఈఓ గురువయ్య,ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవిపి కృష్ణారావు, స్కూల్ ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మునుగోడు ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ మోదుగల రమేష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు..

## మహిళలపై పెరుగుతున్న హింసను ప్రతిఘటిద్దాం

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ మహాసభలు జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాదులో జరుగుతున్నాయని,ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిబట్టుపల్లి అనురాధ కోరారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించిన, అనంతరం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు జనవరి 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో వేదిక కానున్నాయని, దేశ నలుమూలల నుండి మహాసభకు 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్యలను చర్చించి రూపొందించబోయే,భవిష్యత్తు కార్యచరణ,మహిళా ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయనున్నదని అన్నారు. మహిళలను ఇంటికే పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలను ముందుకు తెస్తుందని కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు మైనార్టీలు దళితులు అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని మేధో వికాసాన్ని ప్రజాస్వామ్యాన్ని మనువాదం సహించలేకపోతున్నదని అన్నారు. దేశ నలుమూలల నుండి ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ దిక్కారస్వరాలు పెరుగుతున్నాయని అన్నారు. తమ కోసం,బిడ్డల పెంపకం కోసమ కాదు,కుటుంబాలను రక్షించడం కోసం అవసరమని గుర్తిస్తున్న తల్లులు వీధుల్లోకి వస్తున్నారన్నారు. సగభాగంగా ఉన్న మహిళల ఓట్ల కోసం కేంద్ర ప్రభుత్వ చట్టం చేసినప్పటికీ వెంటనే అమల్లోకి తేకుండా జనగణన, నియోజవర్గాల పునర్విభజన అనే పేరుతో తీవ్ర కాలయాపనకు పూనుకుంటూ, మహిళలను మభ్యపెడుతుందని, మహిళలు దీనిని గమనించి అప్రమత్తతతో అమలు కోసం ఉద్యమించాలన్నారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు,హింస,సమాజాన్ని సవాలు చేస్తున్నాయి. మేజర్లైన యువతీ,యువకులు తమ జీవిత భాగస్వామి ఎంచుకున్న హక్కును కాల రాస్తూ కుల దురాహంకార హత్యలు పెరుగుతున్నాయి అన్నారు. మీడియాలో స్త్రీలను అసభ్యంగా,అశ్లీలంగా చిత్రీకరించడంతోపాటు అందాల పోటీల పేరుతో ఆమెను మార్కెట్ సరుకుగా దిగిజారుస్తున్నారన్నారు. చారిత్రకమైన హైదరాబాదులో జరుగుతున్న ఈ 14వ జాతీయ మహాసభల సందర్భంగా మహిళల స్వేచ్ఛ సమానత్వ ఉపాధి అధిక ధరలు ఆడపిల్లలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు బాలికలను చైతన్యవంతం చేస్తూ సెమినార్లు, సదస్సులు, చర్చాగోస్తులు నిర్వహిస్తున్నామని, మహాసభల జయప్రదం కోసం విస్తృతంగా గ్రామాలలో డోర్ టు డోర్ ప్రచారం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కల్లూరు నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి మల్లేపల్లి లలిత, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ,ఎండి రేష్మ,చింతల రజిత, రోడ్డ సోని,ఎండి హర్షయ పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వలిగొండ రోడ్డు..

### తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి..

### డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి చౌటుప్పల్ నుండి వలిగొండ ప్రధాన రహదారి గుంతల మయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అన్నారు. గర్భిణీ స్త్రీలు,వృద్ధులు ప్రజలు తీవ్ర అస్తవ్యస్థాకు గురవుతున్నారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారి శ్రీనివాస్ కి మెమోరండం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుఎండి ఖయ్యుమ్,గుడ్డేటి సుజిత్ డివైఎఫ్ఐ నాయకులు సుక్క శ్రీకాంత్,తోర్పునూరి మల్లేశం,గంట శంకర్ రెడ్డి,విగ్నేష్, పాల్గొన్నారు..

## జూబ్లీహిల్స్ రాజీవ్‌నగర్‌లో ఓటర్ వెరిఫికేషన్ , బొట్టు కార్యక్రమం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ రాజీవ్‌నగర్ పరిధిలో బూత్ నంబర్లు 80, 81, 82, 83, 85 , 86 గల ప్రాంతాల్లో మంగళ వారం రోజు ఓటర్ వెరిఫికేషన్, బొట్టు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. బొట్టు అంటే కేవలం ఒక చుక్క కాదు అది మహిళా శక్తికి, బాధ్యతకు, విశ్వాసానికి ప్రతీక. ఈ కార్యక్రమంలో మహిళలు బొట్టు పెట్టుకుంటూ "ఓటు హక్కు పవిత్రమైనది, దాన్ని ఉపయోగించడం మన కర్తవ్యం" అనే సందేశాన్ని పంచుకున్నారు. ప్రజాస్వామ్య బలానికి ఇది ఒక చిహ్నంగా నిలిచింది. స్థానిక నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ వివరాలను ధృవీకరించారు, కొత్త ఓటర్ల నమోదుకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం ఉత్సాహంగా, స్ఫూర్తిదాయకంగా ముగిసింది. ఈ కార్యక్రమంలోశక్తి కేంద్ర ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ,శక్తి కేంద్ర కోఆర్డినేటర్ నీలం శ్రీనివాస్ రాజు వారి టీం, ఔటర్ ఇంచార్జ్ రాజేష్ ,రాజు ఆయన టీమ్ రాజి, జ్యోతి, అంజలి, దివ్య, రీనా తదితరులు చురుకుగా పాల్గొన్నారు. ప్రతి బొట్టు ఓ బాధ్యత ప్రతి ఓటు ఓ మార్పు అంటూ వినూత్న ప్రచారం చేసారు.





## యూసఫ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫగూడ నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన మైనారిటీ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,ఏఐసీసీ సభ్యులు సంపత్ కుమార్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు, సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలో నీ ఆదిత్యనగర్ కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరటం జరిగింది. చేరిన వాళ్లలో ఇమామ్, అయాన్, ఖదీర్,మొయినుద్దీన్, మొహ్మద్ సిరాజ్, ఎస్ కె ఖాజా, ఎస్ కె సలీం, ఎండి నూరుద్దీన్, ఎండి హాజీ,మునీర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యనగర్ బీ ఆర్ ఎస్ ప్రెసిడెంట్ షేక్ ఇమ్రాన్, వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సెక్రటరీ అరవింద్, సలీం , నీలేష్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లు యజమానులు
## వ్యవసాయ మార్కెట్ లొ పేరు నమోదు చేసుకోవాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్**

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లొ మంగళవారం ఉదయం 11 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్ అధ్యక్షతన మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో రైస్ మిల్లులు యజమానులు 2000 రూపాయలు రుణము చెల్లించి వారి పేరు నమోదు చేసుకోగలరని పూర్తి చేసిన దరఖాస్తుతొ పాటుగా డిడి 25 వేల రూపాయలు కట్టగలరు ఈ నెల 11 తారీఖు లోపు పేరు నమోదు చేసుకోగలరు మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశమలొ ఏజెండా అంశమును తీర్మానం చేయడం జరిగింది ఈ సమావేశంలో కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులుమార్కెట్ కమిటీ సభ్యులు అంకగళ్ల పుష్ప బొమ్మకూరి ప్రశాంత్ కుమార్ కే.యుగంధర్ గౌడ్కే విష్ణువర్ధన్ రెడ్డి ఏ.వెంకటరెడ్డి య.ఏ జావిద్ ఏ .బిక్షపతి శివగళ్ల యాదయ్య ధన్ పాల్ రెడ్డి మరియు సహాయ సాచాకులకు వ్యవసాయ శాఖ సభ్యులు. సంధ్యారాణి ఎంపీడీవో శైలజ రెడ్డి తదిరులు ఉన్నారు




## కిష్టంపేట లో లయన్స్ క్లబ్ నేత్ర వైద్య శిబిరం విజయవంతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4

లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల రేకుర్తి కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో మన సామాజిక సేవ సభ్యులు లయన్ తంగెళ్ల రమేష్ నేతృత్వంలో స్థానిక జగిత్యాల జిల్లా మండలం రాయికల్, కిష్టంపేట గ్రామం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించగా దీనికి ముఖ్య అతిథిగా తాటిపాముల వినోద్ కుమార్ డీసీ,ఎంసి. పాల్గొనగా 85 మంది కంటి పరీక్ష నిమిత్తము వ్యాధిగ్రస్తులు హాజరు కాగా రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ పరీక్షించి ఆపరేషన్ అవసరం ఉన్న 38 మందిని గుర్తించి ఉచిత రవాణా ద్వారా తీసుకువెళ్లి కంటి శుక్లాలు ఆపరేషన్ నిర్వహించి మరుసటి రోజు ఉదయం కిష్టంపేట గ్రామం నందు చేర్చగలమని జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ట శంకర్, కోశాధికారి సామల శ్రీహరి, ఉపాధ్యక్షులు హనుమాండ్లు, చిలుక రాజన్న, మానపురి శ్రీనివాస్, విలాస్ దోపటి దేవదాస్, మల్లేశం మరియు కిష్టంపేట తాజా మాజీ సర్పంచ్ జనా స్వరూప గోపి, గ్రామ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి రైతులను కాపాడాలి....

### రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04

తడిసిన ప్రతి గింజను ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ని రైతు సంఘం నాయకులు సందర్శించి డిమాండ్ చేశారు.రైతులు పండించిన ప్రతి గింజలు సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చి మాటలను గాలికి వదిలేయడం జరిగిందని అన్నారు .ఆరుకాలం పండించిన పంట మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి నెలలు గడుస్తున్న మ్యాచరి పేరుతోటి వడ్లను కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్నట్టు వర్షాల వల్ల ఆ వడ్లు సైతం వర్షానికి కొట్టుకొని వెళ్లి మొలకలుగా మారడం వల్ల రైతులకు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో కు పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మ్యాచ్ రిపేరుతోటి అశ్రద్ధ చేయకుండా రైతులు పండించినటువంటి పంటను త్వరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన రైతు సంఘం నాయకులు ప్రభుత్వం స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర నాయకులు చీరక అలివేలు జల్లెల పెంటయ్య, జక్కిడి రాంరెడ్డి, చీర్క సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, ఎండి రేష్మ, వెంకటేష్ ,సప్పిడి రాఘవరెడ్డి, జక్కిడి గోపాల్ రెడ్డి ,సుర్కంటి రాంరెడ్డి ,అలివేలు, రైతులు పాల్గొనడం జరిగింది.

# నేడే కార్తిక పౌర్ణమి! భక్తులతో కిటకిటలాడునున్న శివాలయాలు





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4

కార్తీక మాసం అంతా హర హర మహాదేవ శంభో శంకర అంటూ పరమేశ్వరుడి నామస్మరణతో మారుమోగుతుంది. అంతే కాకుండా 365 ఒత్తులతో దీపారాధన చేసి పరమేశ్వరుడిని కొలిచి భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. అలాగే అరటి దొప్పల్లో కార్తీక దీపాలను వెలగించి.. ఆ దీపాలను పున్నమి వెలుగుల్లో నదిలో వదిలే సన్నివేశాన్ని ప్రత్యక్షంగా చూసి తరించాల్సిందే. ఇక..రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళ పూజలు, లక్షపత్రి పూజ, అమ్మవారికి లక్ష కుంకుమార్చన ఇలా ప్రత్యేకపూజలు, వ్రతాలతో ప్రముఖ ఆలయాలన్నీ కిటకిటలాడతాయి. వనభోజనాలు మరో విశిష్ట కార్యంగా చెప్పుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కార్తీక మాసం కొనసాగుతుంది. దీంతో ఈ మాసంలో ప్రతి రోజు అధిక సంఖ్యలో భక్తులు వేముల వాడ, కాలేశ్వరం, ధర్మపురి, వంటి దేవాలయాలకు భక్తులు తరలివెళ్తున్నారు. ఇక, శివాలయాల్లో అయితే దీపాల కాంతులతో, శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో లక్ష్మీదేవిని పూజిస్తున్నారు. సహజంగా ప్రతి శుక్రవారం లక్ష్మీదేవిని అర్చిస్తారు. కానీ.. కార్తీక మాసంలో ప్రతి రోజు లక్ష్మీదేవిని ఆరాధిస్తుంటారు. ఈ తరుణంలో మహిళలందరూ ఎదురు చూస్తున్న కార్తీక పౌర్ణమి ఈ ఏడాది నవంబర్ 05వ తేదీన వచ్చింది. అంటే.. నేడే కార్తీక పౌర్ణమి. ఈ రోజు చాలా విశిష్టమైన రోజు కాబట్టి కొన్ని ఆచారాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. కాబట్టి కార్తీక పౌర్ణమి రోజున సూర్యోదయానికి ముందే నిద్రలేచి తలస్నానం చేయాలి. ఈ తరుణంలో దేవాలయంలో కానీ, రావి లేదా తులసి చెట్టు వద్ద గానీ, నదీతీరంలో 365 వత్తులతో దీపారాధన చేస్తే మంచిదని పురణాలు చెబుతున్నాయి. అంతేకాదు.. పగలంతా ఉపవాసం ఉండి.. సూర్యా స్తమయంలో దీపారాధన చేసి.. పరమేశ్వరుడిని.. విష్ణుమూర్తిని పూజించాలి. ఈ రోజున పవిత్ర నదుల్లో స్నానం చేస్తారు. ఈ రోజున చేసే పూజలు, దీపారాధన గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. కార్తీక పౌర్ణమి తో పాటు గురు నానక్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రేపు అధికారికంగా సెలవు ప్రకటించింది.తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి

# ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం

### -సదర్ కమిటీ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 04 : చౌటుప్పల్,మండల దండు మల్కాపూరం గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం నిర్వహించారు. తోలుత దున్నరాజులకు అలంకరణ పూజలు చేసి సభ ప్రాంగణంకి డీజే శబ్దలతో తీసుకొచ్చారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్,యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యదవ్,బండారి నర్సింహా, మల్లికార్జున దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఆవుల ఏసు యాదవ్,పాక చిరంజీవి యాదవ్,పబ్బు రాజు గౌడ్,అందోల్ మైసమ్మ చైర్మన్ చిలుకురి మల్లారెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ హాజరయ్యారు.పాల్గొని మాట్లాడారు యాదవ ఐక్యత సదర్ సమ్మేళనం వేడుక అని తెలిపారు. యాదవ సంఘ గ్రామ అధ్యక్షుడు చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఈడదుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి సాగర్ల వినయ్, కోశాధికారి ఈడుదుల ఇంద్రసేన, సభ్యులు బోయిని గోపాల్, ఈడుదుల నరేష్, గోపనగోని నగేష్, గొలుసుల శ్రీశైలం,కతరగోని శివ, సదర్ నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్, ఈడుదుల రంజిత్, రాజేష్, కొత్త మహేష్ యాదవ్, బోయిని రాము యా దవ్, పెంబళ్ల శ్రీకాంత్, బోయిని హరీష్ యాదవ్,మల్లికార్జున నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల విజయ్, రాం ప్రసాద్ యాదవ్, ఈడుదుల సురేష్ యాదవ్,గోపి లక్ష్మయ్య, ఈడుదుల ఎర్రయ్య, గోపనగోని పర్వతాలు,హరిప్రసాద్ యాదవ్, ఎర్రయ్య యాదవ్, ఈడుదుల మస్తాన్ బాబు,నార్లకొండ మాసయ్య, బోయిని లింగస్వామి, ఈడదుల ఆగయ్య యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి
## పిఆర్టియుటిఎస్...జగిత్యాల జిల్లా శాఖ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 4


జీవో ఎంఎస్ నెంబర్ 25 తేదీ 12.08. 2021 ప్రకారం ప్రభుత్వ పాఠశాలలలో సంఖ్యాపరంగా మరియు భాషల వారిగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలని వారన్నారు.



## మాజీ మంత్రి హరీష్‌రావును పరామర్శించిన డిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరి బృందం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 4 ....మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే. దళిత జన సమితి ఆధ్వర్యంలో అధినేత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి అక్కడికి వెళ్లి కీర్తిశేషులు, సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలతో నివాళు లర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అదేవిధంగా హరీష్ రావు బు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్, దళిత జన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ, రమేష్, దళిత జన సమితి కార్యవర్గ సభ్యులు, బావాండ్లపల్లి , గంగాధర్, బీసీ సంఘ నాయకులు ఎదునూరి సంపత్, దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ ఉప్పల్ ఇన్చార్జి ,సయ్యద్ మజీద్, దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పులి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సమీపంలో పనిచేయని హైమాక్స్ లైట్



వార్త మిర్రర్ రాయికల్ నవంబర్ 4 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగ గల బైపాస్ రోడ్డు వద్ద దాదాపు మూడు నెలల నుంచి పనిచేయని ఐమాక్స్ లైటు రాత్రి పూట వాహనదారులు ప్రయాణించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడం వల్ల ప్రమాదాలు సం భవించే అవకాశం ఉంది. కాబట్టి దీనికి సంబంధించిన అధికారులు ఐమాక్స్ లైటును మరమ్మత్తులు చేయించ గలరని వాహనదారులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## చౌటుప్పల్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతి నిధి నవంబర్ 04చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఊర చెరువు అలుగుబోయడంతో జాతీయ రహదారి సర్వీస్ రోడ్ పక్కన రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీరు లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరును పరిశీలించి ,నీటిని మళ్ళించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అధిక వర్షాలతో చెరువులన్ని నిండుకుండలా మారి పడ్డ చినుకు పడ్డట్లే వరద రూపంలో కిందికి వస్తుంది.చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజులపాటు నీటిలోనే ఉండేది. ఈ వరద ముప్పును ముందే ఊహించి వరదరాకుండా డైవర్షన్ చేసాం..నేషనల్ హైవే అథారిటీ సర్వీస్ రోడ్ పక్కన డ్రైన్ నిర్మించడం వల్ల కాలనీలలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైన్ అడ్డంకిగా మారింది.దీంతో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరింది.విషయం తెలిసిన వెంటనే ఈ ప్రాంతాలను స్థానిక ఆర్డీవో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి వరద నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాను.నేషనల్ హైవే అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ డ్రైను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం. అన్నారు